


ప్రేమబంధం బలపడితే ప్రతిరాత్రి తొలిరాత్రేనని చెప్పిన కథ

# మలిసంధ్య



అరుణ్ కుమార్ ఆలూరి

సముద్రతీరానికి దగ్గరగా ఉన్న ఆ కొత్త ఇంట్లోంచి కొడుకులూ, కోడళ్లూ తిరుగు ప్రయాణమయ్యాక బోసిపోయినట్టుగా కనిపిస్తోంది. అలసిపోయిన రాజ్యం సోఫాలో కూలబడింది. ఓసారి సముద్రాన్ని చూడాలనిపించి బాల్కనీలోకి వెళ్లి అక్కడి చెక్కకుర్చీలో ఒదిగిపోయింది. చల్లటిగాలి, ఆ అలసిన శరీరాన్ని స్పృశిస్తూవుంటే కాస్త ఊరటగా అనిపిస్తోంది.

ఇలాంటి వాతావరణం కోసం, ఇలాంటి ఏకాంతం కోసం తను ఎన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తోంది. 'ఇక్కడ సూర్యం ఇంటిని ఎందుకు కట్టించినట్టు?" అని మదిని ప్రశ్నించుకుంటోంది. భర్త సూరిబాబును ఎవరూ లేనప్పుడు సూర్యం అని సంబోధిస్తుంటుంది. "నీమీద ప్రేమతోనే! అయినా నీకు నీళ్లంటే ఎంతిష్టమో సూర్యానికి తెలియదా!" అని మది సమాధానమిస్తోంది.

సముద్రపు అలల్లా చల్లటిగాలి మాటి మాటికి శరీరాన్ని తాకివెళుతూ ఉంటే ఏవో కొత్త కొత్త భావాలు

చిగురిస్తున్నాయి రాజ్యంలో. "ఈ వయసులో ఇలాంటి భావాలు తప్పేమో?" అని మళ్లీ మదిని ప్రశ్నించింది. "తప్పెందుకవుతుంది! అదే తప్పైతే ఆ తప్పునుండే కదా ఈ సృష్టి మొత్తం జనించింది. అయినా అసలవి కొత్తభావాలైతే కదా! ఎప్పుడో పాతిక సంవత్సరాల క్రితం వాడిపోయిన భావాలు ఈ ఏకాంత వాతావరణంలో మళ్లీ మొలకెత్తుతున్నాయి" అని జవాబిచ్చింది.

ఇంతలో వర్షం తుంపర చినుకులుగా మొదలైంది. పిల్లల్ని స్టేషన్‌లో దిగబెట్టడానికి వెళ్లిన ఆయన తడుస్తాడేమోనని కంగారుపడింది ఆమె!

"కంగారెందుకే! వెళ్లింది కార్లోనే కదా!" అంది మది.

"అయితే మాత్రం, స్టేషన్ నుంచి కారు దగ్గరికి వచ్చేటప్పుడు తడిస్తే ఎలా?" అందామె.

"గొడుగు తీసుకెళ్లాడు కదా!" అని గుర్తు చేసింది. అవునుకదా అంటూ స్థిమితపడింది. వర్షానికి చల్లని గాలి తోడై నీటి తుంపరలను రాజ్యంపై విసురుతున్నాయి. ఆ తుంపరలతో జ్ఞాపకశక్తి మేల్కొన్నట్లైంది. సముద్రతీరాన్ని చూడగానే ఆనందంతో చిరునవ్వు చిందించింది. అది సిగ్గు అంటూ గుర్తుచేసి ఆమెకు మరింత ఆనందాన్ని కలిగించింది ఆమె మది. అంతటితో ఆగకుండా, ఉన్నపళంగా ఆమెను ముప్పై సంవత్సరాల వెనక్కి లాక్కెళ్లిపోయింది ఆమె మనసు.

☆ ☆ ☆

అంగరంగవైభవంగా పెళ్ళి జరిపిద్దామనుకున్నా, సూరిబాబు అమ్మ విశాలక్షి పట్టుబట్టడంతో తిరుమలలో శ్రీనివాసుని కళ్లముందు నిరాడంబరంగా జరిపించారు రాజ్యం తల్లిదండ్రులు. తిరుగుప్రయాణంలో శ్రీశైలం, వేములవాడ కూడా దర్శింపజేసి ఆ పెళ్లియాత్రకు మరింత పవిత్రతను చేకూర్చింది విశాలక్షి. వేములవాడలో బస్సు బయలుదేరగానే "ఇంతటితో దైవదర్శనాలు ముగిశాయి. ఇక నేరుగా ఇందూరుకే!" అని ప్రకటించిన మరుక్షణంలోనే సూరిబాబు చేయి రాజ్యం నడుముని తాకింది. కెవ్వున కేకేసింది అమ్మాయి. "ఏమైందమ్మా?" అంటూ అమ్మాయి అమ్మా, నాన్న, అబ్బాయి, అమ్మ వాళ్లిద్దరి ముందు ప్రత్యక్షమవడంతో "ఏదో గుచ్చుకున్నట్టుంది" అని చెప్పాడు అతను. అప్పుడర్థమైంది ఆమెకు. అది ఆయన పనేనని.

"బస్సులో పెళ్లాం మొగుడు కలిసి పక్కపక్కనే కూర్చుని ప్రయాణం చేస్తున్నప్పుడు అలాగే గుచ్చుకుంటాయమ్మా" దీర్ఘాలు తీస్తూ అంది వెనుక వరసల్లోంచి ఒకావిడ. అందరూ గొల్లుమన్నారు. ఆమె ఆనందపడుతూ తలదించుకుంది. బుగ్గలు గులాబీలయ్యాయి. అప్పటికి ఆ అమ్మాయికి తెలియదు అది సిగ్గనా! ఎలా తెలుస్తుంది ఆమె వయసు పదహారైతే. అతనికి తెలుసు, వయసు ఇరవైకదా మరి!



## లక్కీ టెన్

చాలామందికి '9' లక్కీ నెంబర్‌గా భావిస్తారు. అయితే శిల్పాశెట్టికి మాత్రం '10' లక్కీ నెంబర్‌లా వుందీ అంటున్నారు బాలీవుడ్ జనాలు. ఆమె కొత్తగా కొనుక్కున్న కారు నంబరు మొత్తం కూడితే 'పది' వస్తుంది. అలాగే ఆమె లేటెస్ట్ 'ఫ్రెండ్' రాజ్‌కుంద్రా కారు నంబరు కూడా 'టెన్' వస్తుందిట. అంతే కాదు, వీళ్లిద్దరూ కలిసి కొత్తగా ఓ అత్యాధునికమైన ఫ్లాట్‌ని కొన్నారట. ఆ కాంప్లెక్స్ పేరేంటో తెలుసా? 'ఫార్చ్యూన్ టెన్'. సో, శిల్ప లక్కీ నంబర్ 'టెన్' అనే అనుకోవాల్సి వస్తుంది కదా!

బస్సులో కిటికీ వైపు కూర్చున్న ఆమె తదేకంగా బయటకు చూస్తోంటే అతనికి ఏం తోచటం లేదు. ఆ అమ్మాయికి ఎడమచేతి పక్కగా కూర్చున్న ఆ అబ్బాయి చేతులు కట్టుకుని, తన ఎడమచేతితో మరోసారి ఆమె నడుముని తాకాడు. తుళ్లిపడింది అమ్మాయి. ఈసారి అరుపురాకుండా నియంత్రించుకుంది. వాళ్లిద్దరిని ఎవరు చూసినా అక్కడ జరుగుతున్న తతంగమేమి గుర్తుపట్టలేనట్టుగా ఉంది అబ్బాయి ఏర్పాటు. ముందు జాగ్రత్తగా చేతివేళ్లతో కొంగుని కిందికనడంతో ఆ చేతిని చీర కప్పేసింది. ఆమె నడుముపై అతని చేయి తచ్చాడుతుందని కనిపెట్టడం చాలా కష్టం! పైగా ఏమీ తెలియని అమాయకుడిలా పక్కకిటికీల్లోంచి బుద్ధిమంతుడిలా ప్రకృతిని చూస్తున్నట్టు కనిపిస్తున్నాడు. చేతిని మరికాస్త ముందుకు జరిపి ఆమె నడుంపై అరచేతిని పూర్తిగా ల్యాండ్ చేశాడు. సరిగ్గా అతని అరచేతంత ఉంది ఆమె నడుము. ఊపిరి బిగపట్టింది రాజ్యం! బయటంతా తెల్లనికాంతిలా కనిపిస్తోంది తప్ప మరేమీ కనిపించడం లేదు. ఏదోలా ఉందామెకు. అప్పుడే చక్కిలిగింతలు పెట్టినట్టు, అప్పుడే మనసులో ఏదో భావన చెలరేగి రోమాలు నిక్కబొడుచుకున్నట్టు, అంతలోనే వేడి ఊపిరి బయటకు వస్తున్నట్టు, ఒళ్ళంతా చిరుచెమటలు పోస్తున్నట్టు, గుండె గుర్రంలా పరుగెడుతున్నట్టు..కొన్ని వేల రకాలుగా ఉంది.

అంతటితో అతని చేయి సంతృప్తిపడలేదు. ఆ నడుంపై ఆ చేయి తన వేళ్లతో ఏదో వెదికేందుకు ప్రయత్నిస్తోంది. కానీ దొరకలేదు. ఆమె చిన్నగా నవ్వి మళ్లీ ఆపుకుంది. నాభిని కప్పి చీరకట్టడంతో అది దొరికే అవకాశం చిక్కలేదు. కానీ ఏదో తెలియని మోహం కమ్ముకొస్తోంది ఆమెలో! "అప్పుడే ఎందుకు?" అని చెవిలో మెల్లగా చెప్పింది. అతను వెంటనే చేతిని కదనరంగం నుంచి ఉపసంహరించడంతో ఊపిరి పీల్చుకుంది. ఓసారి ఓర కంటితో గమనించింది. అతని మోము ఆనందంతో వికసిస్తోంది. మోహం వీడాక అసలు విషయం గుర్తొచ్చి నాలిక కరుచుకుంది. "అప్పుడే ఎందుకు" అని చెప్పాలని అనుకున్నా, ఆ కంగారులో "ఇక్కడే ఎందుకు?" అని బయటకొచ్చింది.

రెండ్రోజుల తర్వాత శోభన ముహూర్తం కుదరడంతో అప్పటికప్పుడు ఆరు బయట తాత్కాలికంగా ఒక పూరి గుడిసెని వేయించారు. కొత్తగా పెళ్ళైన జంటకి శోభనం ఇంట్లో కాకుండా ఆరుబయట ప్రత్యేకంగా వేయించిన గుడిసెలోనే జరగాలన్నది ఆచారం. సాయంత్రం కాగానే హోరువాన మొదలైంది. ఆ వానలోనే వాళ్లని ఆ గుడిసెలోకి పంపించారు. గుడిసెలో కొబ్బరితాడుతో నేసిన మంచం వీరి కోసం ఎదురుచూస్తోంది. ఇద్దరికీ చలిగా ఉండటంతో మెల్లిగా నడుం వాల్చారు. జడివానకి గుడిసెలోపల అంతా పచ్చిగామారి, చివరికి బురదరూపాన్ని సంతరించుకుంది. అప్పుడప్పుడు ఒక్కో నీటి బిందువు శరీరంలో ఎక్కడో చోట పడి గిలిగింతలు పెట్టసాగాయి. చలికి తాళలేక దుప్పటిని కప్పుకుందామని కాళ్ల

దగ్గర చూస్తే, అక్కడ ఒకటే దుప్పటి కనిపించడంతో, ఏం చేయాలో తెలియక అయోమయంలో అలాగే కూర్చుండిపోయింది.

"చలేస్తోందా?" అడిగాడు అతడు.

అవునన్నట్టు తల నిలువునా ఊపింది ఆమె.

"ఒక్కటే దుప్పటి ఉందా?"

మళ్లీ తలతోనే సమాధానమిచ్చింది ఆమె.

"సరే అదే కప్పుకుందాం" అన్నాడు.

ఆమె మాత్రం కదలకుండా, మెదలకుండా అలాగే కూర్చుండిపోయింది.

"ఏమైంది"

"భయమేస్తోంది!"

"ఎందుకు?"

"తెలియదు కాని భయమేస్తోంది"

"భయమెందుకు? దుప్పటి తీసుకో, చలెక్కువైంది" అన్నాడు. అనడమేకాకుండా, అతనే చొరవ తీసుకుని తనని పడుకోబెట్టి, ఇద్దరికి సరిపోయేలా దుప్పటిని కప్పాడు. అటువైపు తిరిగి పడుకుందామె. తన వైపు తిప్పుకున్నాడు అతను.

"ఒకే దుప్పటి ఎందుకు పెట్టారో తెలుసా?" అడిగాడు.

"తెలియదు కానీ భయమేస్తోంది"

"ముద్దు పెట్టుకోనా?"

"భయమేస్తోంది" అంది కాస్త ఏడుపు మొహంతో!

"సరే పడుకో!" అని దుప్పటి కప్పేసుకున్నాడు అతడు.

☆ ☆ ☆

తన వ్యాపారంలో ఎప్పటిలా నిమగ్నమైపోయాడు సూరిబాబు. సూరిబాబు నాన్న వస్త్రవ్యాపారాన్ని ప్రారంభించి, గణనీయమైన అభివృద్ధిలోకి తీసుకొచ్చి కొడుకు చేతిలోపెట్టి అతను పదిహేనవ ఏట ఉండగా మరణించాడు. అప్పటినుంచి వ్యాపారాన్ని సూరిబాబే చూసుకుంటూ మరింత వృద్ధిలోకి తీసుకొచ్చి ఇందూరులోని వస్త్రవ్యాపారుల్లో అగ్రస్థానానికి ఎదిగాడు.

ఇంతలో ఆషాడమాసం దగ్గరపడింది. రాజ్యంని పుట్టింటికి తనే తీసుకెళ్లాలని నిశ్చయించుకున్నాడు సూరిబాబు. భైంసాలోని ఆమె పుట్టింటికి బాసర మీదుగా కాకుండా కాస్త దూరమైనా ఆర్మూర్, నిర్మల్ మీదుగా తీసుకెళ్లానుకున్నాడు. బయట ప్రపంచం అంటే ఏంటో తెలియని ఆమెకు అందమైన లోకాన్ని దగ్గరగా చూపించాలని అతని తాపత్రయం.

డ్రైవరును వద్దని రాజ్యంతోపాటు కార్లో బయలుదేరాడు సూరిబాబు. ఆర్మూర్ దగ్గరికొస్తుందనట్టుగా నల్లకొండలు చెప్పకనే చెబుతున్నాయి. పెద్ద పెద్ద నల్లబండరాళ్లని ఎవరో తెచ్చి కుప్పగా పోసినట్టుగా అందంగా ఉన్నాయి ఆ కొండలు. అన్ని కొండలు మట్టి, గడ్డిపరకైనా లేకుండా ఆశ్చర్యం గొలుపుతూ కనువిందు చేస్తున్నాయి. నోరెళ్లబెట్టి ఆశ్చర్యంగా చూస్తోంది రాజ్యం. ఒక కొండకు దగ్గరగా వెళ్లే మట్టి దారిగుండా కారుని మళ్లించాడు. ఇంటినుండి తెచ్చిన ఫలహారాలు తీసుకెళ్లి ఓ విశాలమైన నల్లబండపై కూర్చున్నారు. మేఘావృతమై ఉండడంవల్ల ఆ బండ చల్లగా వుంది.

"కొండలెలా ఉన్నాయి?" అడిగాడు అతను.

అప్పటివరకు నోరెళ్లబెట్టి వాటినే చూస్తున్న ఆమె, అతని మాటలతో లోకంలోకి వచ్చి తలదించుకుంది. బావున్నాయన్నట్టుగా తలమాత్రం ఊపింది.

"నచ్చిందా?"

మళ్లీ తలతోనే సమాధానం నచ్చిందన్నట్టుగా!

"ఓ ముద్దిస్తావా?"


రాజ్యం నెత్తిన పిడుగుపడ్డట్టైంది. చేతులు వణకసాగాయి. "అమ్మో! నాకు భయం" అదే ఏడుపుమొహంతో అంది. ఇంకేమి మాట్లాడలేదు సూరిబాబు. కాసేపు అక్కడే ఉండి, ఫలహారాలు కానిచ్చి, అక్కడి అమృతబావిలోని నీటిని తాగి అక్కడినుంచి బయలుదేరారు. అక్కడి బావిలోని నీటిని తాగితే ఎటువంటి జబ్బులైనా నయమవ్వడంతో, ఆ బావికి అమృతబావి అని పేరొచ్చిందని రాజ్యానికి వివరించాడు. అతను చెప్తుంటే కళ్లింతవి చేసుకుని వినసాగింది ఆమె.

అక్కడినుంచి నేరుగా నిర్మల్‌వైపు కారుని దౌడు తీయించి, అక్కడి కొయ్యబొమ్మలు చూపించి, నాగలి దున్నుతున్న రైతు, అతనికి సాయపడుతున్న అతని భార్య ఉన్న బొమ్మని ఆమెకిచ్చాడు. ఏదో తెలియని భావం ఏర్పడింది అతడిపై. ఆ తర్వాత కారుని భైంసా దారికి మళ్లించకుండా నేరుగా కుంటాల జలపాతానికి తీసుకెళ్లాడు.

ఆ ప్రకృతిని, నీటిని చూడగానే రాజ్యం ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. చిన్నపిల్లలా నీళ్లతో ఆడుకోసాగింది. పరిసరాలన్నీ మర్చిపోయి, ప్రకృతిలో

## అశిన్ అభిమానులు

అశిన్‌కి ఇప్పుడు విదేశాల్లో సైతం అభిమానులు ఎక్కువైపోయారట. హిందీ 'గజినీ' సినిమా పుణ్యమాని ఆమె ఈ-మెయిల్‌కి వచ్చిపడుతున్న అభిమానుల ఉత్తరాలు అన్నీ ఇన్నీ కావట. ముఖ్యంగా జర్మనీ, పాకిస్తాన్‌ల నుంచి అభిమానులు ఉత్తరాల వర్షం కురిపిస్తున్నారుట. దీనికి తెగ సంబరపడిపోతున్న అశిన్ అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తోంది. ఈ లెక్కన అశిన్ రెండో సినిమాకి మంచి డిమాండ్ వస్తుందన్నమాటేగా!



తనొక్కత్తే భాగమన్నట్టు గెంతసాగింది. ఓ పదినిమిషాలయ్యాక గుర్తొచ్చింది. అతను అక్కడే ఉన్నాడని. కృతజ్ఞత నిండిన కళ్లతో అతన్ని చూసింది. దాదాపుగా తడిసిపోయిన ఆమె అందాలు అతడిని తలతిప్పనీయకుండా చేశాయి. రాజ్యం దగ్గరకొచ్చి అడిగాడు "ముద్దిస్తావా?" అని.

"భయమేస్తోంది?"

"ఇక్కడ కూడానా? అయినా ఇస్తే కదా తెలిసేది" అన్నాడు.

ఆలోచనల్లో పడింది రాజ్యం. 'ఎన్నాళ్లని తప్పించుకుంటావ్? ఆషాఢమైన తర్వాతైనా ఇవ్వక తప్పదు కదా! అదేదో ఇప్పుడే ఇచ్చేయవే!' అంది రాజ్యం మది.

"నన్ను చూస్తే జాలేయడం లేదా?" అన్నాడు సూరిబాబు. అతడిని బాధపెడుతున్నాననిపించింది ఆమెకు. తన స్నేహితురాండ్లు ఎంతమంది చెప్పలేదు వాళ్ల భర్తల మోటు సరసం గురించి! కాని ముద్దుకి కూడా ఇన్నాళ్ళ నుండీ అనుమతి అడుగుతున్న భర్త మొహం చూస్తే రాజ్యంకు నిజంగానే జాలేసింది.

సూరిబాబుకి దగ్గరగా వచ్చింది రాజ్యం. అతని ఛాతిభాగం వరకు ఆమె, ఆమెకు అందనంత ఎత్తులో అతను. కాళ్లవేళ్లపై నిలబడి వణుకుతున్న పెదాలతో సూరిబాబు ఎడమచెంపపై సుతిమెత్తని ముద్దునిచ్చింది. చలో, వేడో, రెంటి కలయికో తెలియని ఉష్ణోగ్రత అతడి చెంపపై కాసేపు నమోదైంది. వేళ్లపై నిలబడుతూ అవస్థపడుతున్న రాజ్యానికి ఆమెనడుం కిందిభాగాన చేతులేసి గట్టిగా హత్తుకుని పైకి లేపి ఆమెకు సౌకర్యాన్ని కలిగించాడు. పూలపాన్పుని హత్తుకున్న భావన అతనిలో మెదిలింది. అప్పుడు అతని చూపుని దోచుకుంది ఓ ఆవగింజ. ఆమె మెడ, ఎడమ భుజం కలిసే జాలువారే ప్రాంతంలో తెల్లని మేనిమిపై ఆవగింజంత ఉన్న నల్లని పుట్టుమచ్చ.


ఆ ఆవగింజను మురిపెంగా ముద్దాడాడు. చల్లని వాతావరణంలో వెచ్చని కౌగిలిలో ప్రకృతిని మరచిపోయి సేదతీరుతూ అలాగే ఉండిపోయారు. పక్షులు చెట్లపై ఉన్న తమ గూళ్లకు చేరుకుని కీచుకీచుమంటూ శబ్దం చేయడంతో కౌగిలి లోకంనుండి మామూలు లోకంలోకి వచ్చారు.

వద్దని మనసులో వారిస్తున్నా తప్పదన్నట్టుగా ఇరువురి శరీరాలు భారంగా కదిలాయి. భైంసాకి వెళ్లేసరికి రాత్రైంది. ఆ రాత్రికి అత్తవారింట్లోనే ఉండి మరునాడు ఉదయం బయలుదేరాడు సూరిబాబు.

☆ ☆ ☆

ఆ ముద్దు, తుపాను ధాటికి ఉక్కిరిబిక్కిరైన తీరంలా అతని మనసుని కల్లోల పరిచింది. ఆషాడం ముగిసే వరకు ఆ ముద్దునే వేలసార్లు తలచుకుంటూ తృప్తిపడ్డాడు. రాజ్యమైతే సూరిబాబు మళ్లీ ఎప్పుడొస్తాడా అని అతనిచ్చిన కొయ్యబొమ్మని లక్షలసార్లు చూస్తూ గడిపింది. ఆషాఢం ముగియగానే రాజ్యాన్ని తీసుకువచ్చాడు.

ఆ మరునాడే "విశాఖపట్టణంలో కొత్త సరుకు వచ్చిందట. బట్టలు బాగున్నాయో లేదో చూసి వస్తానని" తల్లి విశాలాక్షితో చెప్పి రాజ్యంతోసహా సూరిబాబు విశాఖపట్టణానికి బయలుదేరాడు. సరుకు కోసం ఎప్పుడూ బొంబాయి వెళ్లే కొడుకు విశాఖపట్టణం అందునా కోడల్ని తీసుకుని మరీ ఎందుకు వెళ్లాడో విశాలాక్షికి అంతుబట్టలేదు. రాజ్యానికి నీళ్లంటే ఎంతిష్టమో కుంటాల జలపాతం వద్ద చూసినప్పుడే సూరిబాబుకి అర్థమైంది. అందుకే ఆమెకు సముద్రాన్ని చూపించాలని, మరో ముద్దు అందుకోవాలని అతని ఆశ. అందుకే భీమిలి తీసుకెళ్లాడు. కానీ అక్కడ సినిమా షూటింగు జరుగుతూ గందరగోళంగా ఉండటంతో నీరసపడిపోయి, ఆ రోజుకి కైలాసగిరి చూపించి సాయంత్రానికి విశాఖ చేరుకున్నాడు. దాదాపు నిర్మానుష్యంగా, ప్రశాంత వదనంతో తపస్సు చేసుకుంటున్న మునిలా గంభీరంగా ఉంది సముద్రం. కనుచూపుమేరలో భూమి కనిపించకుండా మొత్తం నీరే కనిపిస్తుండటం రాజ్యానికి కొత్త లోకానికి వచ్చిన అనుభూతినిచ్చింది. పరుగెత్తుకుంటూ వెళ్లి జలకన్యలా మమేకమైంది. ఆమెతో జతకట్టాడు సూరిబాబు. సూర్యాస్తమయం అయ్యేవరకు అలా జలకాలాడుతూనే ఉన్నారు.



అప్పుడే వికసించిన పువ్వులా కనువిందు చేస్తున్న రాజ్యాన్ని చూశాక సూరిబాబులో కొత్త ఆలోచనలు మొగ్గలు తొడిగాయి. నీటిని వీడి ఒడ్డుకురాగానే చలి వణికించింది. రాతి అమరికలతో గుహలా ఏర్పడిన దాంట్లోకి బట్టలు మార్చుకునేందుకు రాజ్యాన్ని తీసుకెళ్లాడు. కాని బయటకు రాలేదు. ఏంటన్నట్టుగా చూసింది ఆమె. "ముద్దివ్వు" అన్నాడు. రాజ్యం కొయ్యబారిపోయి చూస్తుండిపోయింది. సూరిబాబే రాజ్యానికి దగ్గరగా వెళ్లాడు. చెంపపై ఇవ్వబోతున్న ముద్దుని తెలివిగా పెదాలపై ఇచ్చేలా తలతిప్పాడు. అతను తడిసిన బట్టలతో వణుకుతున్న శరీరాల్లో ఆ ముద్దు విద్యుత్తును ప్రసరింపజేసింది. గుండెలోతుల్లో దాగున్న ప్రేమాగ్ని బద్దలై వారిని మరింత దగ్గర చేసింది. తడిసిన బట్టలు కిందపడ్డాయి. పొటిబట్టల

## దశ తిరిగేనా?

గ్లామరస్ స్టార్‌గా గత నాలుగైదేళ్లుగా తెలుగు సినీ రంగంలో నటిస్తున్నప్పటికీ సరయిన బ్రేక్ లేక ఒకే స్థాయిలోనే వుండాల్సి వచ్చింది నవనీత్ కౌర్‌కి. తొలిచిత్రం 'శీను వాసంతి లక్ష్మి'లో హుందాగా కనిపించిన నవనీత్ ఆ తర్వాత పొట్టి దుస్తులతో సైతం తెరపై పోజులిచ్చింది. ఐటమ్ నంబర్లు కూడా చేసింది. కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో అవకాశాలు కరువైపోయాయి. దీంతో తన దృష్టిని మలయాళ రంగంవైపు మళ్లించింది. అందాలు ఆరేయడంలో అంతగా మొహమాటాలు లేని నవనీత్‌కి మాలీవుడ్ - అదేనండీ మలయాళ రంగం అయినా కలిసొస్తుందేమో!

అలంకరణకు శరీరాలు ససేమిరా అన్నాయి. ఇసుక పరుపైంది. చీకటి దుప్పటైంది. బిగి కౌగిలిలో ఒదిగిపోతూ, నలిగిపోతూ సుదూర తీరాలు పయనిస్తూ అనంత దూరాలు చేరుకుంటూ ఏదో మత్తులాంటి అపస్మారక స్థితిలోకి జారిపోయారు. ఆ రాత్రంతా ఆప్యాయతలోని కమ్మని రుచిని అంది పుచ్చుకుంటూనే ఉన్నారు.

☆ ☆ ☆

మరునాడు విశాఖ నుంచి తిరుగు ప్రయాణమయ్యారు. శృంగార వ్యవసాయాన్ని మనస్ఫర్థలనే కలుపు మొక్కలు లేకుండా ప్రేమనే నీటిని అందిస్తూ సాగు చేయసాగారు. ఇద్దరూ ఒక్కటైన ఆ క్షణం నుంచి ఒకరికొకరు కొత్తగా కనిపించడం మొదలుపెట్టారు. ఈ లోకం కూడా వారికి కొత్తగా కనిపిస్తోంది. విశ్వమంతా ప్రేమమయంలా అనిపించింది. ఉషోదయాలు, పక్షుల కిలకిలారావాలు, పూల మకరందాలు, పళ్లలోని. కమ్మని రుచులు, పచ్చని చెట్లు, నీలాకాశం, మినుకుమనే నక్షత్రాలు, వెన్నెల కురిపించే చంద్రుడు, సెలయేళ్ల హొయలు, సన్నటి పైరగాలులు, చిరుజల్లుల పులకరింతలు, అవి నేల ముద్దాడగానే వచ్చే పరిమళాలు అన్ని కలగలిసిన ఈ అందమైన లోకంలో అవి ప్రేమ చిహ్నాలుగా కనిపించాయి.

సంవత్సరంపాటు నిర్విరామంగా సాగిన శృంగార వ్యవసాయం సాగుబడినిచ్చింది. రాజ్యం తల్లిగా పదోన్నతి పొంది, నెలలు నిండగానే పుట్టింటికి వెళ్తూ, నామకరణ మహోత్సవమయ్యాక వస్తూ, మళ్లీ వెళ్తూ..మూడు సంవత్సరాల్లో సంవత్సరానికొకరి చొప్పున ముచ్చటగా ముగ్గురు పిల్లలకి జన్మనిచ్చింది. పిల్లల రూపంలో దంపతులిద్దరిమధ్య అసంకల్పిత దూరం ఏర్పడింది. రాజ్యం పిల్లలే లోకంగా బతుకుతోంది. పిల్లలు పెద్దవుతున్నకొద్దీ, వ్యాపారం మరింత వృద్ధిచెందుతున్న కొలదీ దంపతుల మధ్య ఎడం ఎక్కువవసాగింది. పిల్లల పెళ్లిళ్లు అయ్యాయి. పెద్దకొడుకు వ్యాపారాన్ని చూసుకుంటూ ఇందూరులోనే ఉండగా, రెండవవాడు గ్రానైట్ వ్యాపారంతో భాగ్యనగరంలో స్థిరపడ్డాడు. చిన్నవాడు బెంగుళూరులో ఓ కంపెనీ ఏర్పాటు చేశాడు. ముగ్గురి పెళ్లిళ్లు జరిపించాక సూరిబాబుకి విశ్రాంతి తీసుకోవాలనిపించింది. వ్యాపారాన్ని పూర్తిగా పెద్దకొడుక్కి అప్పజెప్పి, సముద్రతీరానికి దగ్గరగా ఓ ఇల్లు కట్టించాడు. పెళ్లి రోజు కానుకగా రాజ్యం చేతిలో ఇంటి తాళాలు పెట్టేసరికి ఆశ్చర్యపోవడం రాజ్యం వంతైంది. అందరూ కొత్తింటికి చేరుకుని గృహప్రవేశం చేశారు.

☆ ☆ ☆

గతంలోంచి వర్తమానంలోకి వచ్చింది రాజ్యం. ‘ఇంతకీ సూర్యం ఇక్కడ ఇంటిని ఎందుకు కట్టించినట్టు?’ మదిని మళ్లీ అడిగింది రాజ్యం.

“ఇంకెందుకు..అందుకే! ఓసారి అడిగిచూడు తెలుస్తుంది” అంది మది.

“ఎలా అడగను? అదీ ఈ వయసులో? తప్పుపడితే ఎలాగ?” అంది రాజ్యం.

“వయసేంటే నువ్వేమైనా ముసలిదానివా? శరీరం సహకరించేంతవరకు ఇద్దరూ ఒకటవడం ఆరోగ్యానికి కూడా చాలా అవసరమని డాక్టర్లు చెబుతుంటే...! అయినా నీ సూర్యం దగ్గర నీకు సిగ్గేమిటే రాజ్యం” అంది ఆమె మనసు. ఇంతలో సూరిబాబు వచ్చాడు. అతని చూపులు పాతగా ఉన్నాయి. ముప్పై సంవత్సరాల క్రితం నాటి చూపుల్లా! మధ్యాహ్న భోజన సమయంలో అడిగింది రాజ్యం, నవ్వి ఊరుకున్నాడు సూరిబాబు.

సాయంత్రం సముద్ర తీరానికి చేరుకున్నారు. సముద్రం ప్రశాంతంగా కనిపించింది. తొలిరేయి కళ్ల ముందు కదలాడింది. మనసులనిండా ఏదో అనిర్వచనీయమైన ఆనందం. చల్లటి గాలి హాయి గొల్పింది. చీకటి పడేవేళ ఇంటికొచ్చారు. భోజనాలవేళ మళ్లీ అడిగింది రాజ్యం. మళ్లీ నవ్వాడు సూరిబాబు, పాత చూపుతో కళ్లలోకి చూస్తూ! పాత చూపైనా రాజ్యానికి కొత్తగా ఉంది. ఇద్దరూ పడకగదిలోకెళ్లగానే, అక్కడ చోటు లేని వారి మనసులు బయటకు బయలుదేరాయి. అలా వస్తుండగా ఆ మనసులకి వారి మాటలు లీలగా వినిపించసాగాయి. “జీవితపు పరుగులో చాలా అలిసిపోయాం! ఇకనైనా మనకోసం మనం బతికేందుకు ఈ ఇల్లు! నీరు నీకెంత దగ్గరగా ఉంటే నువ్వంత సంతోషంగా వుంటావని ఇక్కడ కట్టించాను” అన్నాడు సూరిబాబు. మనసులో నవ్వుకుంటూ బాల్కనిలో చేరి వెండి వెన్నెలలో కాంతులీనుతూ అలల పొంగుల నురగలో వజ్రహారంలా మెరుస్తున్న సముద్రం వంక చూస్తుండిపోయాయి. ఇద్దరూ ఒక్కటయ్యారు. తొలిరేయి పునరావృతమైంది. సముద్రం చల్లటిగాలిని బాల్కనీలోంచి పడకగదిలోకి కిటికీలగుండా సరఫరా చేయసాగింది.

☆

## అరేంజ్డ్ మారేజ్

చాలా కాలం తర్వాత మళ్లీ తెలుగులో ఓ సినిమాలో నటిస్తున్న ముంబాయి భామ గ్రేసీ సింగ్‌ని ‘మీ పెళ్లి ఎప్పుడు? ప్రేమ వివాహమా? పెద్దలు కుదిర్చినదా?’ అని అడిగితే- ‘దేనికైనా టైమ్ రావాలిగా?’ అంటూనే ‘ప్రేమ వివాహాలు అవీ నాకు అంతగా నచ్చవు. పెద్దలు కుదిర్చిన పెళ్లయితేనే అన్ని విధాలా మంచిది’ అని చెబుతోంది. మరి ఆమె తల్లిదండ్రులు ప్రస్తుతం ఆ పనిలో వున్నారా అని అడిగితే- చిరునవ్వే సమాధానంగా ఇస్తోంది గ్రేసీ.

